# రేషన్ బియ్యం అమ్మిన డీలర్‌పై కేసు

- 45 క్వింటాళ్ల బియ్యంతోపాటు ఇతర సామగ్రి సీజ్
- 14వ షాపు డీలర్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు

వాంకిడి, జనవరి 11 : అక్రమంగా రేషన్ బియ్యం అమ్మిన రాంనగర్ రేషన్ డీలర్ వన పర్తి సునీత, భర్త భాస్కర్‌పై కేసు నమోదు చేసి నట్లు ఎన్ఫోర్స్మెంట్ డీటీ రాజ్ కుమార్ తెలి పారు. గురువారం మండలంలోని రాంనగర్ 2411015 నంబర్ గల రేషన్ షాపును ఆయ న తనిఖీ చేసి,షాపులో నిల్వలను పరిశీలిం చారు. 39 క్వింటాళ్ల రేషన్ బియ్యం తక్కు వ రావడంతో విచారించగా రూ.12 కిలో చొప్పున ముజాహిద్ అలియాస్ ముజ్జుకు అక్రమంగా విక్రయించినట్లు తెలియడంతో రేషన్‌డీలర్ సునీత, భర్త భాస్కర్, ముజ్జు పై 6ఏ కేసు ఈసీ యాక్ట్ 1955 ప్రకారం కేసు నమోదు చేసి, డీలర్ వద్ద గల 45 క్వింటాళ్లతో పాటు ఇతర సామగ్రిని సీజ్ చేసినట్లు పేర్కొ న్నారు. రేషన్ బియ్యం ప్రజలకు పంపిణీ చేయకుండా దుర్వినియోగం చేసే రేషన్ డీల ర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఇదిలాఉండగా సదరు డీలర్ వద్ద నుం చి సుమారు 45 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం, ఈ– పాస్ డివైజ్, కాంటాను ప్రజల సౌక ర్యార్థం బియ్యం పంపిణీ చేయడానికి 14వ షాపు డీలర్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు ఆయన అప్పగించారు. ఆయన వెంట జూనియర్ అసి స్టెంట్ జమ్నుదాస్ ఉన్నారు.

వాంకిడి: ఈ–పాస్ డివైజ్‌ను ఇన్‌చార్జి డీలర్‌కు అందిస్తున్న ఎన్ఫోర్స్మెంట్ డీటీ రాజ్‌కుమార్

# ఆందోళనలు ఉధృతం చేస్తాం

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్
- మూడో రోజుకు చేరిన కోల్ ట్రాన్స్‌ఫోర్ట్ కార్మికుల సమ్మె

గోలేటిలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్

రెబ్బెన, జనవరి 11: సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న కోల్ ట్రాన్స్‌ఫోర్ట్ కార్మికుల సమ స్యలు పరిష్కరించి, వేతనాలు పెంచాలని లేక పోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి బోగే ఉపేం దర్ పేర్కొన్నారు. కోల్ ట్రాన్స్‌ఫోర్ట్ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె గురువారంతో మూడో రోజుకు చేరుకుంది. సింగరేణి సంస్థ అభివృ ద్ధిలో కోల్ ట్రాన్స్‌ఫోర్ట్ కార్మికులు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని, కార్మిక చట్టాలు అమలు చేయక పోవడం వల్ల వీరందరూ శ్రమ దోపిడీకి గురవుతున్నారన్నారు. డ్రైవర్లకు కనీస వేతనం కింద 32 వేలు, క్లీనర్లకు 18 వేలు ఇవ్వాలని, బోనస్, ఈఎస్ఐ, ఫీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతినెలా 10వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని, ప్రమాద బీమా ఎక్స్‌గ్రేషియా 10 లక్షలు ఇవ్వాలని, క్యాంటీన్, రవాణా సౌకర్యం కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఆయన కోరారు. సింగరేణి కోల్ ట్రాన్స్‌ఫోర్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు అరికిల్ల స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతి,ఉపాధ్య క్షులు లచ్చన్న, రవి, కార్యదర్శు లు బుచ్చ న్న, కృష్ణ, జాయింట్ సెక్రటరీ సాగర్, కోశాధికారి సత్యనారాయణ, సభ్యులు రాజ్‌కుమార్, చందు, జ్యోతిరావు, సంతోష్ వురు ఉన్నారు.

# ఎరువులను నిబంధనల ప్రకారం అమ్మాలి

- డీఏవో శ్రీనివాస్

రికార్డులను పరిశీలిస్తున్న డీఏవో శ్రీనివాస్

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జనవరి11 : ఎరువులను నిబంధనల ప్రకారమే అమ్మ కాలు జరపాలని డీఏవో శ్రీనివాస్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల ఆధార్ నమోదు చేయకుండా ఎట్టి పరిస్థితు ల్లోనూ అమ్మకాలు జరపకూడదని, ఎరువుల నిల్వలను ఈ పాస్ లో నమోదు చేయాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మం డల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

# పీవీటీజీల అభివృద్ధిపై దృష్టి సారించాలి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారీ
- కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో సమీక్ష

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి, పాల్గొన్న అధికారులు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జనవరి 11 : పీవీటీజీల అభివృద్ధిపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అద నపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. గురు వారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో పీవీటీజీల అభివృద్ధి, పోషణ్ వాటిక, ప్రజాపాలన దరఖాస్తుల వివ రాల అన్లైన్ నమోదు ప్రక్రియపై మండల పరి షత్ అభివృద్ధి అధికారులు, ఐసీడీఎస్, ఇంజి నీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ, పీవీటీజీల ఆదివాసులు, గి రిజనుల సంక్షేమ అభివృద్ధి కోసం కేంద్ర ప్ర భుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టింద న్నారు. జిల్లాలో సమర్థవంతంగా నిర్వహిం చేందుకు సంబంధిత అధికారులు సమన్వ యంతో పని చేయాలని సూచించారు. ఈనెల 15వ తేదీన ప్రధానమంత్రి వర్చువల్ విధా నం ద్వారా పీవీటీజీ లబ్ధిదారులతో మాట్లాడే కార్యక్రమం ఉన్నందున సంబంధిత అధికా రులు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదే శించారు. జిల్లాలోని 50 అంగన్‌వాడీ కేంద్రా ల్లో ఈనెల 20లోగా పోషణ్‌వాటికలు ఏర్పా టు చేయాలన్నారు. ప్రజాపాలన కార్యక్రమం లో 5 గ్యారెంటీ పథకాల కోసం ప్రజల నుంచి అందిన దరఖాస్తుల పూర్తి వివరాలను అన్‌లై న్‌లో నమోదు చేసే ప్రక్రియను నిబంధనల మేరకు మండలాల వారీగా ఈ నెల 17లోగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించా లని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథ కంలో భాగంగా ఈనెల 15వ తేదీన ప్రధాన మంత్రి వర్చువల్ విధానం ద్వారా పి వి టి జి లబ్ధిదారులతో మాట్లాడే కార్యక్రమం ఉన్నం దున జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన స ముదాయంలో అవసరమైన ఏర్పాట్లు చేయా లని తెలిపారు. ఇందులో భాగంగా పీవీటీజీ ఆదివాసులు, గిరిజనులు అందరూ ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా కలిగి ఉండేలా చర్య లు తీసుకోవడంతోపాటు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులు పంపిణీ చేయాలని అధికారు లను ఆదేశించారు. కార్యక్రమంలో సంబం ధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబురాలు

రెబ్బెన, జనవరి 11: మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో గురువారం ముందస్తు భోగి, సంక్రాంతి వేడు కలు వైభవంగా నిర్వహించారు. గోలేటిటౌన్ షిప్‌లోని సింగరేణి ఉన్నత పాఠశాలలో తపస్వీ ఏజెన్సీ ఆధ్వర్యంలో విప్రో సంతూర్ వారి సౌజన్యంతో బాలికలకు ముగ్గుల పోటీ లు నిర్వహించి గెలుపొందిన వారికి రెబ్బెన సీఐ అల్లం నరేందర్, గోలేటి సర్పంచ్ పాటు సు మలత బహుమతులు అందించారు. పులి కుంట గ్రామ పంచాయతీలోని పులికుంటకా లనీ ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పొంగల్ తయారు చేయడం, హరిదాసు వేషధారణ, బోగి మంటలు కార్య క్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. లేతన్‌గూడ, రేకులగూడ ప్రభుత్వ పాఠశా లలో హెచ్ఎంలు దోడ్డిపట్ల రవికుమార్, కోల మహేశ్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి సంబురాలు జరుపుకు న్నారు. కార్యక్రమంలో సింగరేణి స్కూల్ ఇన్ చార్జి హెచ్ఎం బాలునాయక్, పీఈటీ భాస్క ర్, లయన్స్ క్లబ్ సభ్యులు వంగ మ హేందర్ రెడ్డి, జగడం సత్యనారాయణ, కుందారపు నరేశ్, ఎస్ఎంపీ చైర్మన్ శ్రీనివాస్, వార్డుమెం బర్ అంజలి పాల్గొన్నారు.

- ముగ్గుల పోటీలు

సిర్పూర్(యు),జనవరి 11: మండలకేం ద్రంలోని ఆవరణలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విద్యార్థినులతో పాటు ఉపా ధ్యాయినిలకు సైతం గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యా యుడు వెంకటస్వామి తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కంప్యూ టరీ కరణ కాలంలో సనాతన సంస్కృతులను విడనాడుతున్న తరుణంలో వాటిని తిరిగి కాపాడడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాల ప్రవేశపెడుతున్నాయని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశం మేరకు ఈ పోటీలు నిర్వహించామన్నారు. ఈ ము గ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులకు బహు మతులను అందజేస్తామన్నారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదం డ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

- బెజ్జూర్ మండలంలో

బెజ్జూర్, జనవరి 11 : మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురు వారం ఎంపీటీసీ ఫర్వీన్ సుల్తానా ఆధ్వర్యం లో సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థు లకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొద టి బహుమతిని పూసాల అక్షిత, ద్వితీయ బహుమతిని ఆదె మానస, తృతీయ బహుమ తిని నికాడి శ్రీజలు దక్కించుకున్నా రు. వీరి తో పాటు పోటీల్లో పాల్గొన్న వారికి కన్సోలే షన్ బహుమతులు కూడా అందజేశారు. నా యకుడు జావీద్ అలీఖాన్, ఉపాధ్యాయులు శ్రీనాథ్, రవికుమార్, జమీల్, యాకూబ్, ఆశాజ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

పులికుంటకాలనీ ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి సంబురాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు



బెజ్జూర్: ముగ్గులను పరిశీలిస్తున్న ఎంపీటీసీ ఫర్వీన్ సుల్తానా

## ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి

లింగాపూర్, జనవరి 11: ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా స్వీక రించిన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పూర్తి చేసినట్లు ఎంపీడీవో జేఆర్ ప్రసాద్ తెలిపారు. మండలం లోని 14 గ్రామపంచాయతీల వ్యాప్తం గా సుమారు 40,300 దరఖాస్తులు రావడంతో గురువారంతో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ముగించినట్లు తెలి పారు. తమ సిబ్బంది సమష్టి సహకా రంతో నిర్ణీత గడువులోగా ఈ ప్రక్రియ ముగిసినట్లు ఆయన తెలిపారు.

## కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

వాంకిడి, జనవరి 11 : సంక్రాంతి పండుగ సందర్భంగా మండల వ్యాప్తం గా పోలీస్ స్టేషన్ పరిధిలో కోడి పందా లు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని ఎస్సై సాగర్ హెచ్చరించారు. గురు వారం ఆయన మాట్లాడు తూ, కోడి పందాలు, జూదం లాంటి వ్యసనాలు జీవితాన్ని నాశనం చేస్తాయన్నారు. వీటిపై నిఘా ఉంటుందని, చట్ట విరుద్ధ కార్యక్రమాలు చేస్తే ఎవరిని కూడా సహించేదిలేదన్నారు. అలాగే ప్రజలె వరు సైబర్ మోసగాళ్ల వలలో పడొద్ద న్నారు. ఆరు గ్యారెంటీలపై ఆన్‌లైన్‌లో మీకు ఒక ఓటీపీ వస్తుందని, ఆ ఓటీపీ చెప్పాలని సైబర్ మోసగాళ్లు మో సపూ రిత మాటలు చెబుతారన్నారు. ఈ విష యమై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి ఎవరికి కూడా ఓటీపీలు చెప్పవ ద్దని ఆయన కోరారు. సైబర్ నేరగాళ్ల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉం డాలని ఎస్ఐ సూచించారు.

## నేటి నుంచి వైద్యశిబిరాలు

తిర్యాణి, జనవరి 11 : మండలంలో శుక్రవారం నుంచి వైద్య,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు నిర్వహించ నున్నట్లు ఆర్‌బీఎస్‌కే వైద్యులు కౌటిల్య తెలిపారు. కాలానుగుణంగా వచ్చే వ్యా ధులను దృష్టిలో పెట్టుకుని అన్ని గ్రామా లతో పాటు ఆశ్రమ పాఠశాలల్లో వైద్యశి బిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## అవగాహన సదస్సు

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, జనవరి11: కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఉదయం సెంట్రల్ యూనివర్సిటీ పీజీ ప్రవేశ పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా.లక్ష్మినర సింహం తెలిపారు. ముఖ్యంగా దేశం లోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు డిగ్రీ విద్యార్థులకు పీజీలో ప్రవేశాల కోసం కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ పరీక్ష నోటిఫికేషన్ విడుదల చేసినందున ప్ర స్తుతం డిగ్రీ తృతీయ సంవత్సరం విద్య ర్థులతో పాటు డిగ్రీ పూర్తి చేసిన వారికి ఆయా ప్రవేశ పరీక్షలకు సంబంధించి కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఉదయం 11 గంటలకు అవ గాహన సదస్సు నిర్వహించనున్నారు. ఈ అవగాహన సదస్సులో సెంట్రల్ యూనివర్సిటీ పీజీ ప్రవేశ పరీక్ష విధా నం, సిలబస్, దరఖాస్తు చేసే విధానం మొదలగు అంశాల గురించి విద్యార్థు లకు వివరించనున్నట్లు తెలిపారు.

## దరఖాస్తుల ఆహ్వానం

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జనవరి 11 : జిల్లా కేంద్రంలోని తెలం గాణ ఆదర్శ పాఠశాలలో 2024–25 విద్యా సంవత్సరానికి 6 నుంచి 10వ తరగతిలో ప్రవేశం కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సి పాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. ఫిబ్రవరి 22వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 6వ తరగతి లో 100 సీట్లకు,7 నుంచి 10వ తరగ తుల్లో ఖాళీ సీట్లకు ఏప్రిల్ 7న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. telang anams.cgg.gov.inలో దర ఖాస్తు చేసుకోవాలని సీట్ల కేటాయిం పులో ఆసిఫాబాద్ స్థానికులకు ప్రాధా న్యత ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## సెల్‌ఫోన్ అప్పగింత

కౌటాల, జనవరి 11: ఇటీవల సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుడికి గురు వారం ఎస్సై మధుకర్ సెల్‌ఫోన్ అప్ గించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన రాథోడ్ కృష్ణ పది రోజుల క్రితం ప్రయా ణం చేసే సమయంలో 18వేల విలువ చేసే సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. వెం టనే మీ సేవలో సీఈఐఆర్ పోర్టల్‌లో ఐఎంఈఐ నంబర్ ద్వారా ఫిర్యాదు చేయగా సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా సెల్‌ఫోన్‌ను ట్రేస్ చేసి బాధితుడికి అప్ప గించినట్లు తెలిపారు. ఎవరైనా తమ సెల్‌ఫోన్‌లు పోయినట్లయితే వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయా లని, దాని ద్వారా సెల్‌ఫోన్ లభించే అవ కాశం ఉంటుందని ఎస్ఐ తెలిపారు.

## సద్వినియోగం చేసుకోండి

రెబ్బెన, జనవరి 11 : ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారులు ప్రత్యేక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని రెబ్బెన ఏఈ ఇమ్రాన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. విద్యుత్ మీటర్ కలిగిన ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారులు యజ మాని కులం సర్టిఫికెట్, కరెంట్ బిల్ జిరాక్సు ప్రతు లను దగ్గరలో ఉన్న సబ్‌స్టేషన్‌లలో వీలైనంత తొందరగా అందించాలని ఆయన సూచించారు.

## క్రీడల్లో రాణించాలి

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, జనవరి11 : కాగజ్‌నగర్ పట్టణంలోని సెయింట్ క్లారెట్ ఉన్నత పాఠశాలో గురు వారం ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బా బు వార్షిక ఆటల పోటీలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ విద్యార్థులు కేవలం చదువులే కాకుండా క్రీడల కోసం కూడా సమ యం వెచ్చించాలన్నారు. క్రీడలతో శారీ రక దారుఢ్యం మెరుగుపడుతుందని తెలి పారు. శరీరం ఆరోగ్యంగా ఉంటేనే మానసిక ఆరోగ్యం సాధ్యమవుతుందని తెలియజేశారు. అనంతరం విజేతలకు పతకాలు,సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ క్లారెట్ ఉన్నత పాఠశాలో ప్రిన్సిపాల్ ఫాదర్ డోమినిక్, అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ జీజో, మేనేజర్ జోబి తదితరులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరం

జైనూర్ జనవరి 11: మండలంలోని పోచంలొద్ది కేజీబీవీ ఆశ్రమ పాఠశాలలో గురువారం మెగా వైద్య శిబిరాన్ని హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి దిలీప్, కేజీబీవీ ఎస్వో సుమలత, డా. హీనా అఫ్రీన్ ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ కలెక్టర్ హేమంత్ బోర్కడే ఆదేశాల మేరకు జైనూర్ (పోచంలొద్ది) లోని కేజీబీవీలో మెగా వైద్య శిబిరం జన వరి 10 నుంచి 27 వరకు వర్కింగ్ డేస్ లో నిర్వహిస్తున్నామని తెలిపారు. 360 విద్యార్థినులకు జనరల్ చెకప్ చేయాల్సి ఉండగా గురువారం వరకు 119 విద్యార్థినులకు జనరల్ చెకప్ చేసినట్లు తెలిపారు. ఈ మెగా ఆరోగ్య శిబిరంలో ల్యాబ్ టెక్నిషియన్ సంగీత, ఆర్‌బీఎస్‌కే టీమ్, ఎంపీటీసీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సన్మానం

కెరమెరి, జనవరి 11: ఇటీవల నూతన తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దా ర్‌లుగా నియమితులైన మున్నావార్ షరీఫ్, గోడం సంతోష్‌లను ఎంపీపీ పెం దోర్ మోతీరాం, ఆదివాసీ నాయకులు శాలువాతో సన్మానించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో నూత నంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన అధి కారులను మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా మండలంలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం చిన్న పట్నాపూర్‌లో నిర్వహించే కొలా ం ఆది వాసీల ఆరాధ్యదైవం శ్రీ ఓం రాజ్ వంగే పురి భీమయ్యక్ స్వామి పూజ మహో త్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. సర్పం చ్‌ల సంఘం మండలాధ్యక్షుడు కు మ్రం నాణేశ్వర్, ఆదివాసీ సంఘాల నాయకు లు సిడాం జగన్నాథ్‌రావ్, మడావి రఘునాథ్, కుర్సేంగా దందురావ్, సిడాం ధర్ము, సెడ్మాకి తుకా రాం, పెం దోర్ శ్రీనివాస్, ఆత్రం భీంరావ్, టేకం భీంరావ్, బీర్షావ్ పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ కృషితోనే ఎస్ఎల్‌పీ ప్రమోషన్లు

ఆర్డర్ కాపీలు అందిస్తున్న ఖైర్‌గూడ ఓసీపీ మేనేజర్ ప్రవీణ్‌ఫాటింగ్

రెబ్బెన, జనవరి 11: సింగరేణి సంస్థ లో విధులు నిర్వహించే కార్మికుల హక్కుల సాధనే ఏఐటీయూసీ యూని యన్ ధ్యేయమని, ఏఐటీయూసీ కృషి తోనే కార్మికులకు ఎస్ఎల్‌పీ ప్రమోషన్లు వస్తాయని ఖైర్‌గూడ ఓసీపీ ఏఐటీయూ సీ ఫిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్, ఖైర్ గూడ ఓసీపీ ఇన్‌చార్జి రెహమాన్‌లు స్పష్టం చేశారు. ఖైర్‌గూడ ఓసీపీలో గురు వారం పలువురు కార్మికులకు గని మేనే జర్ ప్రవీణ్ ఫాటింగ్ చేతుల మీదుగా ఎస్ఎల్‌పీ ఆర్డర్ కాఫీలను అందించారు. ఈ సందర్భంగా ఫిట్ కార్యదర్శి మాట్లా డుతూ కార్మికుల ఎస్ఎల్‌పీ ప్రమోషన్ల కోసం కొత్తగూడెం కార్పొరేట్ స్థాయిలో ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతా రామయ్య మాట్లాడి ఇప్పించడం కోసం కృషి చేశారన్నారు. ఏఐటీయూసీ ఆర్గనై జింగ్ కార్యదర్శులు కిరణ్‌బాబు, దివా కర్, ఏ రిలే షిఫ్ట్ ఇన్‌చార్జి రాజయ్య, నా యకులు నరేశ్ పలువురు ఉన్నారు.

# సింగరేణి సీఅండ్ఎండీని కలిసిన నాయకులు

సింగరేణి సీఅండ్ఎండీ బలరాంనాయక్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందిస్తున్న బెల్లంపల్లి ఏరియా ఐఎన్‌టీయూసీ నాయకులు

రెబ్బెన, జనవరి 11 : సింగరేణి సీఅండ్ ఎండీ బలరాంనాయక్‌ను గురువారం ఐఎన్ టీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో బెల్లం పల్లి ఏరియా నాయకులు మర్యాదపూర్వ కంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాం క్షలు తెలిపి ఏరియాలోని పలు సమస్యలపై వినతిపత్రం అందించినట్లు బెల్లంపల్లి ఏరి యా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్, సీనియర్ నాయకుడు సంగెం ప్రకా శ్‌రాతలు తెలిపారు. బెల్లంపల్లి ఏరియా లోని గోలేటి ఓసీపీ తొందరగా ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, గోలేటి ఆసు పత్రిలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలని, స్పెషలిస్ట్‌ను నియమించాలని, ఏరియా ఆసు పత్రిలో అక్సిజన్ ప్లాంట్ ఉపయోగంలోకి తీసుకురావాలని, ఉద్యోగుల సమస్యలు పరి ష్కరించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఐఎన్‌టీయూసీ ఏరియా కార్యదర్శి మాధవకృష్ణ, నాయకులు సంగెం ప్రకాశ్ రావు, చంద్రకుమార్, రామారావు, మాసాడి నారాయణ, భాస్కరచారి, కె.తిరుపతి, అడే శ్రీనివాస్, వామన్, శ్రీనివాస్ ఉన్నారు.

# ఇంటింటికీ అయోధ్య అక్షింతలు పంపిణీ

గోలేటిటౌన్‌షిప్ లో శ్రీరామ అక్షింతలు పంపిణీ చేస్తున్న అర్చకుడు సంతోష్‌శర్మ

రెబ్బెన, జనవరి 11 : మండలంలోని గోలే టిటౌన్‌షిప్‌లో గురువారం ఇంటింటికీ అయో ధ్య పూజిత శ్రీరామ అక్షింతలు పంపిణీ చేసి నట్లు శ్రీ కోదండ రామాలయం ప్రధాన అర్చ కుడు సంతోష్‌శర్మ పేర్కొన్నారు. గోలేటిటౌన్ షిప్‌లో శ్రీరామ అక్షింతల శోభాయాత్ర వైభ వంగా నిర్వహించి శ్రీ కోదండ రామాలయం లో పూజలు నిర్వహించి అందరికీ పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గోలేం విలాస్, పంబాల శ్రీనివాస్, పరికి పండ్ల సత్యనారాయణ, జనగామ విజయ్, గంగిశెట్టి సురేశ్ పలువురు ఉన్నారు.

# పెద్దసిద్దాపూర్ సర్పంచ్‌పై కేసు నమోదు

రేషన్‌షాపులో బియ్యం నిల్వలను పరిశీలిస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ శ్రీనివాస్

బెజ్జూర్, జనవరి 11: మండంలోని పెద్దసి ద్దాపూర్ సర్పంచ్ పొర్తెటి రవిపై 6ఏ కేసు నమోదు చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ శ్రీని వాస్ తెలిపారు. గురువారం ఆయన చౌకధ రల దుకాణంలో తనిఖీ చేస్తున్న నేపథ్యంలో దుకాణంలో సర్పంచ్ రవి ప్రజలకు బియ్యం పంపిణీ చేస్తూ ఉన్నాడని తెలిపారు. దీంతో బినామీ రేషన్‌డీలర్‌గా ఉన్న అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 5 క్వింటాళ్ల బియ్యాన్ని సైతం రవి విక్రయించు కున్నట్లు పేర్కొన్నారు. సదరు షాపును బెజ్జూర్ డీలరు పురుషోత్తంకు తాత్కలికంగా బాధ్యతలు అప్పగించినట్లు డీటీ శ్రీనివాస్ తెలిపారు.

# భీమదేవరకు ప్రత్యేక పూజలు

సిర్పూర్(యు) : భీమ దేవర ప్రతిమలతో ఊరేగింపుగా వెళ్తున్న గిరిజనులు

సిర్పూర్(యు), జనవరి11: మండలం లోని మహగాం, బుట్టేజాల, పాములవాడ, కాతిగుడా, నేట్నూర్ తదితర గ్రామాల్లో మాఘమాసాన్ని పురస్కరించుకొని గిరిజ నులు అత్యంత భక్తి శ్రద్ధలతో సంస్కృతి, సాంప్రదాయాలతో భీమదేవరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవతా మూర్తుల విగ్రహాలతో ఊరేగింపుగా వెళ్లి గంగా స్నానం ఆచరించారు. ఆయా ఆలయాల్లో విగ్రహా లను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. తీరొక్క ధాన్యాలతో నైవేద్యాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి యేటా ఈ భీమదేవరను పూజిస్తే ప్రజలందరూ సుఖసం తోషాలతో ఉంటారని వారి ప్రగాఢ విశ్వాసం. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల్లోని గిరిజనులు పాల్గొన్నారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కకు వినతిపత్రం అందిస్తున్న సౌత్ ఇండియా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు చెన్న సోమశేఖర్

## మంత్రి సీతక్కకు వినతి

రెబ్బెన, జనవరి 11 : పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్ చార్జి మంత్రి సీతక్కకు వినతిపత్రం అందించి నట్లు సౌత్ ఇండియా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు చెన్న సోమశేఖర్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి సీతక్కను సర్పంచ్‌లు కలిసి సర్పంచ్‌లను పర్సన్ ఇన్‌చార్జిలుగా కొనసాగించాలని వినతి పత్రం అందించినట్లు తెలిపారు. కార్యక్రమం లో సర్పంచ్‌లు, నాయకులు ఉన్నారు.

## అత్యాచారం కేసులో నిందితుడికి 10 ఏండ్ల జైలు శిక్ష

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చ